# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
13.07.2025

24 క్యారెట్లు 9,88.300 | కిలో వెండి 1,20,000 | 30 °C | సంపుటి:3 | సంచిక: 194

www.vishalabharati.com


## సెల్ఫీ దిగుదాం రా బావా..!



భార్యభర్తల బంధాలకు ఈ మధ్యకాలంలో అనూహ్య ముగింపు లభిస్తోంది. వివాహేతర సంబంధాలతోనో, పాత పరిచయాల కోసమే ఒకరినొకరు కడతేర్చుతున్న ఘటనలు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. ఈ క్రమంలో కర్ణాటకలో జరిగిన ఓ ఘటన ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. సెల్ఫీ కోసం ఓ బ్రిడ్జి మీద ఆగిన కొత్తజంట.. వీడియోతో నెట్టింట రచ్చ చేస్తోంది. తన బావ(భర్త) ప్రమాదవశాత్తు నీళ్లలో పడిపోయాడని ఆ నవవధువు, లేదు తన భార్యే తనను తోసేసి చంపాలని చూసిందని ఆ భర్త హల్ చల్ చేశారు. కర్ణాటక రాయ్‌చూర్‌లో తాజాగా జరిగిన ఈ ఘటన వివరాల్లోకి వెళ్తే.. కాడ్లూరు సమీపంలో కృష్ణా నది వంతెన మీదుగా బైక్ మీద వెళ్తున్న ఓ జంట ఆగింది. కాసేపటికే ఆ వ్యక్తి చేతులు ఊపుతూ సాయం కోసం అరవసాగాడు. ఈలోపు వంతెన మీద ఉన్న అతని భార్య దారినపోయే వాళ్లను రక్షించమని సాయం కోరుతూ కనిపించింది. ఇది గమనించిన మత్స్యకారులు కొందరు తాడు సాయంతో ఆ వ్యక్తిని వంతెన పైకి తీసుకొచ్చారు. తమకు ఈ మధ్యే వివాహం అయ్యిందని, సెల్ఫీ దిగుదామని తన భార్య కోరిందని.. ఆ సమయంలో ఆమె తనను నీళ్లలోకి తోసేసిందని, ఎలాగోలా వచ్చిన కాస్త ఈతతో ఈదుకుంటూ బండరాళ్ల మీదకు చేరానని, తనను చంపేందుకు కుట్ర పన్నిందని సదరు వ్యక్తి వాపోయాడు. అయితే కాలు జారి తన భర్త నదిలో పడిపోయాడని, తనకు ఎలాంటి పాపం తెలియదని ఆమె కన్నీటి పర్యంతం అయ్యింది. దీంతో అక్కడ ఉన్నవాళ్లు ఆ జంటను స్థానికంగా ఉన్న పీఎస్‌కు తీసుకెళ్లగా.. వాళ్లు పెద్దల సమక్షంలో ఆ జంటకు కౌన్సెలింగ్ ఇప్పించి పంపించినట్లు తెలుస్తోంది.

## బీసీలని మోసం చేస్తున్న రేవంత్ సర్కార్



బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారు

- బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్
- శనివారం ఢిల్లీ వేదికగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు
- తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. శనివారం ఢిల్లీ వేదికగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు లక్ష్మణ్. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లక్ష్మణ్. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు

మిగతా 2లో

## 100 ఏళ్ల ఆకాంక్ష నెరవేరింది

42 శాతం బీసీల రిజర్వేషన్ పై రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన






- సీఎం రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు
- కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు
- రిజర్వేషన్ల కలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందన్న సీఎం
- తెలంగాణ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుంది అన్నారు
- బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వస్తోంది. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఇతర నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు

మిగతా 2లో




## దృశ్యం సినిమా చూసి అత్తను చంపిన అల్లుడు

- అత్తని హత్య చేసి నష్టం నుంచి బయటపడాలని దృశ్యం 2 సినిమా ప్లాన్ చేశాడో కసాయి అల్లుడు
- ఇన్సూరెన్స్ పాలసీలు కట్టించి, ఉన్న భూమి అత్త పేరుపై రాసి కొడుకు లెవెల్ లో బిల్డప్ ఇచ్చి చివరికి కాల యముడిలా మారాడు
- ఈ ఈనెల 7న సిద్దిపేట జిల్లా తొగుట మండలం పెద్ద మాసాన్ పల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది
- కొని రామమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది
- రామమ్మ అల్లుడు వెంకటేష్ 100 కి డయల్ చేసి విషయం చెప్పాడు
- సమాచారం అందుకున్న పోలీసులు సాధారణ రోడ్డు ప్రమాదమని అనుకున్నారు
- సీసీ కెమెరాలను పరిశీలించారు అందులో మహేంద్ర థార్ వాహనం కనపడింది

2

## మంత్రుల పనితీరుపై కేబినెట్ సమీక్ష

- మంత్రుల పనితీరుపై శాఖలవారీగా సమీక్ష జరిగినట్లు తెలిసింది
- సీఎంని సైతం అధిగమించి అద్భుతమైన పనితీరు
- రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కేబినెట్ రిపోర్ట్ కార్డ్ తయారు చేయించారు
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు అమలులో సీఎం వెనుకబడ్డారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ సహచరుల కంటే ముందు ఉన్నారు
- భట్టి విక్రమార్క గ్రీన్ ఎనర్జీతో విజయం సాధించారు

2



## 'ప్రతి బీసీకి రెండెకరాల భూమి'



- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన ప్రకటన చేశారు
- త్వరలోనే బీసీలకు ప్రత్యేక గుర్తు రానుందని, బీసీల ఓట్లన్నీ వారికే వేస్తామని తెలిపారు
- 2028లో తెలంగాణ ముఖ్యమంత్రి బీసీ వ్యక్తి అవుతారని ధీమా వ్యక్తం చేశారు
- బీసీలను మోసం చేస్తున్న అగ్రవర్ణ పార్టీలను ఓడిస్తామని సవాల్ విసిరారు
- ప్రతి బీసీకి రెండెకరాల భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు

2

## కవిత తీన్మార్ డ్యాన్సులు చేస్తోంది



- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం
- కవిత ఏ పార్టీలో ఉందో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు
- గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు
- కవిత రంగులు పూసుకొని తీన్మార్ డ్యాన్సులు చేస్తోందన్నారు
- రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి, పులి కాలేదని అన్నారు
- కవిత పార్టీకి రాజీనామా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు
- బీసీలపై బీజేపీ చిత్త శుద్ధి ఏంటో తేలిపోయిందని విమర్శించారు



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం
13.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## 21 నుంచి నీట్ యూజీ కౌన్సెలింగ్

హైదరాబాద్: ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లోప్రవేశం కోసం నీట్ యూజీ- 2025 కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఆలిండియా కోటా, డీమ్డ్, సెంట్రల్ యూనివర్సిటీలు, రాష్ట్రం పరిధిలోని సీట్లలో చేరికకు సంబంధించిన కౌన్సెలింగ్ తేదీలను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) ప్రకటించింది. ఆలిండియా కోటా, డీమ్డ్ యూనివర్సిటీలు, సెంట్రల్ యూనివర్సిటీలకు మొదటి దశ కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 21 నుంచి 30వతేదీ వరకు జరుగు తుంది. మూడు రౌండ్లలో జరిగే ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ సెప్టెంబర్ 10వ తేదీ వరకు సాగనుంది. స్టేట్ కౌన్సెలింగ్ మొ దటి దశను ఈ నెల 30 నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 18 వరకు మూడు రౌండ్లలో ఈ కౌన్సెలింగ్ సాగనుందని ఎంసీసీ తెలిపింది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించింది.

# 'ప్రతి బీసీకి రెండెకరాల భూమి'



స్టేట్ బ్యూరో, విశాలభారతి:

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తూ తరచుగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. మరీ ముఖ్యంగా బీసీ వాదనను తెర మీదకు తీసుకువస్తూ.. సొంత పార్టీ నేతలపై కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈక్రమంలో తాజాగా తీన్మార్ మల్లన్న మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓ గుర్తు ఉన్నట్లే.. త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు కూడా ఓ గుర్తు రాబోతుందని.. అప్పుడు బీసీల ఓట్లన్ని బీసీలకే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలానే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జేఏసీ పోటీ చేయబోతుందని ప్రకటించారు. అలానే 2028 తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థిపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. తీన్మార్ మల్లన్నచేసిన కామెంట్స్ ఇప్పుడు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్గా మారాయి. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్లో పర్యటించిన తీన్మార్ మల్లన్న అక్కడ ఏర్పాటు చేసిన బీసీ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 2028లో తెలంగాణకు బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని ఆయన అన్నారు. బీసీలను మోసం చేస్తున్న అగ్రవర్ణ పార్టీలను ఓడిస్తామని సవాల్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీసీలకు రిజర్వేషన్లపై ఎమ్మెల్సీ కవిత సంబరాలు చేసుకోవడంపై ఆయన విమర్శలు చేశారు. సభలో పాల్గొన్న వారితో ఆయన ప్రమాణం చేయించారు.

ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీసీలు అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో కలిసి బీసీలు తెలంగాణలో అధికారం సాధిస్తారని తెలిపారు. 2028లో ఒక బీసీ వ్యక్తి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మోసం చేస్తున్నారని మల్లన్న విమర్శించారు. బీసీలను మోసం చేసిన అగ్రవర్ణ పార్టీలను గోల్కొండ కోట వరకు తరిమికొట్టకపోతే తన పేరు తీన్మార్ మల్లన్న కాదంటూ సవాల్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంతా పోటీ చేయడానికి సిద్ధం కావాలని మల్లన్న పిలుపునిచ్చారు. తెలంగాణలో ముదిరాజులు బీసీ ఉద్యమానికి పెద్దన్న పాత్ర పోషించాలని ఆయన కోరారు. బీసీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రతి బీసీ ఇంటికి రెండెకరాల భూమి పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పీవీ నర్సింహారావు తీసుకువచ్చిన ల్యాండ్ సీలింగ్ ఫైల్ను మళ్లీ కదిలిస్తామని ఆయన చెప్పారు. పేద ప్రజలకు ఇంటికి రెండెకరాల భూమి పంచే అవకాశం ఉందని ఆయన అన్నారు. సభలో పాల్గొన్న వారితో తీన్మార్ మల్లన్న చేయించిన ప్రమాణం సంచలనంగా మారింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పోటీ చేస్తే .. బీసీలంతా అతడికే ఓటు వేయాలని.. ఓసీ అభ్యర్థికి ఓటు వేయనని.. అలానే ఎస్సీ, ఎస్టీ రిజర్వ్డ్ స్థానాల్లో వారికి మాత్రమే ఓటు వేస్తామని బీసీ తల్లి పాలు తాగిన బిడ్డగా ప్రమాణం చేస్తున్నాను అంటూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

# 100 ఏళ్ల ఆకాంక్ష నెరవేరింది

మొదటి పేజీ తరువాయి

మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీసీలు చాలాకాలంగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్ల కలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది. ఇది ఒక్క రాష్ట్రానికి మాత్రమే కాదు.. దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుంది అన్నారు. రాహుల్ గాంధీ మాట తమకు శిలాశాసనమని, ఆయన చెప్పిన విధంగానే కులగణనను పూర్తి చేశామని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనను స్పష్టంగా ప్రకటించారని, ఆ ప్రకటన ఆధారంగానే తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిలోనే పారదర్శకంగా కులగణనను పూర్తి చేశామని చెప్పారు. ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. "బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాల్సింది కేంద్ర బీజేపీ ప్రభుత్వమే. మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లోనే ఇది సాధ్యమవుతుంది అంటూ విమర్శలు గుప్పించారు. తమ ముందస్తు నిర్ణయాలను అడ్డుకునేందుకు కేసీఆర్ తన మంత్రులను తమపై ఉసిగొలిపుతున్నారని ఆరోపించారు. గతంలో పంచాయతీరాజ్ చట్టంలో రిజర్వేషన్లపై 50 శాతం హద్దు పెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. ఇప్పుడు మేమే ఆ నిబంధనను సవరించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని సీఎం వివరించారు. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళితే, ఢిల్లీ నుంచి అత్యుత్తమ న్యాయవాదులను నియమిస్తామని హామీ ఇచ్చారు. "ముందుగా ఎవరు వ్యతిరేకిస్తే వారిని సామాజికంగా బహిష్కరించాలి. నేను అర్ధరాత్రి అయినా కేబినెట్ మీటింగ్ పెట్టేందుకు సిద్ధం అని చెప్పారు. ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీల ఎంపీలతో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బీసీ రిజర్వేషన్ల అవసరాన్ని వివరించనున్నట్లు తెలిపారు. "ఇది తెలంగాణ ఉద్యమం కాదు, జాతీయ ఉద్యమంగా మారాలి. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన అజెండా కావాలి," అంటూ రేవంత్ స్పష్టం చేశారు.



# కవిత తీన్మార్ డ్యాన్సులు చేస్తోంది

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఏ పార్టీలో ఉందో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్లో దెయ్యాలు ఉన్నాయని చెప్పిన కవిత వారి పేర్లు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవాళ గాంధీభవన్లో మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి దెయ్యాలు పోయాయా? ఉన్నాయా చెప్పాలని నిలదీశారు. తాము బీసీ రిజర్వేషన్లు తెస్తే కవిత రంగులు పూసుకొని తీన్మార్ డ్యాన్సులు చేస్తోందని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో సామాజిక తెలంగాణ రాలేదన్న కవిత ఆ పార్టీకి రాజీనామా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కవిత తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి, పులి కాలేదని దెప్పిపొడిచారు మహేష్ కుమార్ గౌడ్. బీసీ రిజర్వేషన్లపై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్లు చేసినప్పుడు కవితా లిక్కర్ స్కాంలో ఊసలు లెక్కపెడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి కట్టబెట్టారని ప్రశ్నించారు. బీసీలపై బీజేపీ చిత్త శుద్ధి ఏంటో తేలిపోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే బీసీలకి రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అని తాము పదే పదే ఏఐసీసీ హై కమాండ్ దగ్గర పట్టుబట్టడం జరిగిందని గుర్తుచేశారు. తన కోరికను, రాహుల్గాంధీ ఆశయాన్ని నెరవేర్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఎవరూ దొంగలు..?, హీరోలు..? అన్నది తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్తోనే సాధ్యమని నొక్కిచెప్పారు. బీసీలకు చాంపియన్ కాంగ్రెస్... తమ హీరో రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్రెడ్డి, తాము రాహుల్గాంధీ సైనికులమని ఉద్ఘాటించారు మహేష్ గౌడ్. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్సు చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. సామాజిక విప్లవానికి నాంది పలికి, చారిత్రాత్మక ఆవిష్కరణ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులుగా ఉండటం తన జీవితంలో చేసుకున్న అదృష్టమని ఉద్గాటించారు. బీసీ రిజర్వేషన్లపై తమకు కితాబు ఇవ్వకపోయినా ఫరవాలేదు కానీ కనీసం స్పందించే స్థితిలో లేకపోవడం దౌర్భాగ్యమని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీకి అన్ని బిల్లులకు వాళ్ల హయాంలో బీఆర్ఎస్ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. బీసీలపై బీఆర్ఎస్కి చిత్తశుద్ధి లేదని ఫైర్ అయ్యారు. బీసీలు వారి వాట వారు అడిగే స్థితికి వచ్చారని అన్నారు. ఆ నాడు వర్కింగ్ ప్రెసిడెంట్గా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకి కట్టుబడి ఉందని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# దృశ్యం సినిమా చూసి అత్తను చంపిన అల్లుడు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:





డబ్బు కోసం మనిషి ఏదైనా చేస్తాడు అని చెప్పడానికి ఈ ఘటన ఓ ఉదాహరణ. తనకి వ్యాపారంలో నష్టం వచ్చిందని ఆ నష్టాన్ని అత్తని హత్య చేసి నష్టం నుంచి బయటపడాలని దృశ్యం 2 సినిమా ప్లాన్ చేశాడో కసాయి అల్లుడు. ఇన్సూరెన్స్ పాలసీలు కట్టించి, ఉన్న భూమి అత్త పేరుపై రాసి కొడుకు లెవెల్ లో బిల్డప్ ఇచ్చి చివరికి కాల యముడిలా మారాడు. అసలు ఈ ఘటన ఎలా బయటపడిందో తెలియాలంటే ఈ స్టోరీ మొత్తం చదవాల్సిందే. ఈ ఈనెల 7న సిద్దిపేట జిల్లా తొగుట మండలం పెద్ద మాసాన్ పల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీ కొని రామమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. రామమ్మ అల్లుడు వెంకటేష్ 100 కి డయల్ చేసి విషయం చెప్పాడు. సమాచారం అందుకున్న పోలీసులు సాధారణ రోడ్డు ప్రమాదమని అనుకున్నారు. అయితే గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో పోలీసులు చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు అందులో మహేంద్ర థార్ వాహనం కనపడింది. అయితే ఆ వాహనమే మహిళని ఢీ కొట్టి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. TS 18 + 2277 నెంబర్ ఆధారంగా దర్యాప్తు మొదలుపెట్టారు తొగుట పోలీసులు. ఆ వాహనాన్ని సిద్దిపేటలో వెంకటేష్ కి సోదరుడి వరుస అయిన కరుణాకర్ తీసుకున్నట్టు తేలింది. ఈ క్రమంలో పోలీసులకు రామమ్మ అల్లుడుపై అనుమానం కలిగింది. వెంకటేష్ ని పోలీస్ స్టేషన్ కి పిలిపించారు తొగుట పోలీసులు.

వెంకటేష్ ని రెండు సార్లు ఘటనపై ఏమైనా అనుమానాలు ఉన్నాయా అని పోలీసులు అడగ్గా అలాంటిది ఏమి లేదని చెప్పాడు. అయితే కరుణాకర్ ఎవరిని పోలీసులు ప్రశ్నించగా వెంకటేష్ మాట తడబడింది. ఇక తమదైన స్టైల్లో పోలీసులు విచారించగా అసలు నిజాలు బయటపెట్టాడు అల్లుడు వెంకటేష్. తన అత్త రామమ్మని తానే హత్య చేయించినట్టు ఒప్పుకున్నాడు. ఇన్సూరెన్స్ డబ్బుల కోసమే ఇదంతా చేశానని చెప్పుకొచ్చాడు. వెంటనే పోలీసులు తన సోదరుడైన కరుణాకర్ ని అదుపులోకి తీసుకుని పూర్తి సమాచారం రాబట్టారు. ఈ ఏడాది మార్చిలో వెంకటేష్ పౌల్ట్రీ ఫారం బిజినెస్, వ్యవసాయం చేసి 22 లక్షల రూపాయల వరకు నష్టపోయాడు. అలాగే కరుణాకర్ కి అప్పుగా 1.30 లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చాడు. వ్యాపారంలో నష్టాలు రావడంతో అప్పటి నుంచి ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నాడు. వ్యాపారంలో వచ్చిన నష్టం నుంచి బయట పడాలనుకున్నాడు వెంకటేష్. వికలాంగురాలైన తన అత్తని హత్య చేసి సాధారణ మరణంగా చిత్రీకరించి ఇన్సూరెన్స్ డబ్బులు కాజేయాలని ప్లాన్ వేశాడు. తన అత్త రామమ్మ పేరుపై 60 లక్షల వరకు ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, పోస్టాఫీస్ ఇన్సూరెన్స్ పాలసీలు కట్టాడు. అలాగే ఆమె చనిపోతే మరో 5 లక్షల రూపాయలు రైతు భీమా వస్తాయని తన పేరుపై ఉన్న భూముని కూడా అత్త పేరుపై రిజిస్ట్రేషన్ చేయించాడు అల్లుడు వెంకటేష్. ఓ రోజు తన సోదరుడు కరుణాకర్ ని పిలిచి తనకి ఇవ్వాల్సిన అప్పు ఇవ్వాలని అడగ్గా.. కొద్దిగా సమయం కావాలని కోరాడు కరుణాకర్. వెంకటేష్ కరుణాకర్ కి ఓ ఆఫర్ ఇచ్చాడు తన అత్తని హత్య చేస్తే తనకి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని అలాగే తన అత్త ఇన్సూరెన్స్ డబ్బులలో ఇద్దరు చేరి సగం పంచుకుందామని చెప్పడంతో కరుణాకర్ ఒకే చెప్పాడు.వెంటనే హత్యకు ప్లాన్ చేశారు. ఈ నెల 7న అల్లుడు వెంకటేష్ తన అత్త రామమ్మ దగ్గరకి వెళ్ళి బావి వద్ద విద్యుత్ అధికారులు వస్తున్నారని చెప్పారు. ఆమెని టివిఎస్ ఎక్సెల్ పై మాసాన్ పల్లి శివారు లో రోడ్డు వద్ద ఆపాడు. తాను అధికారులు వచ్చారో లేదో చూసి వస్తాను రోడ్డుపైనే ఉండాలని చెప్పడంతో సరే అంది రామమ్మ. వెంకటేష్ కొద్దిగా దూరం పోగానే కరుణాకర్ కి కాల్ చేశాడు. కరుణాకర్ థార్ వాహనంపై అతివేగంగా వచ్చి రామమ్మని ఢీ కొట్టి హత్య చేసి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. కాసేపటికి ఏమి తెలియనట్టు వెంకటేష్ ఘటన స్థలానికి వచ్చి తన అత్తని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి చనిపోయిందని నమ్మించాడు. కానీ చివరికి పోలీసుల విచారణలో అల్లుడి బాగోతం బయటపడింది. దృశ్యం 2 సినిమా చూసి హత్య చేసినట్టు విచారణలో ఇద్దరు నిందితులు ఒప్పుకున్నారు. అల్లుడి తెలివి చూసి పోలీసులే షాక్ అయ్యారు. సాంకేతికత ఆధారంగా కేసుని ఛేదించిన తొగుట పోలీసులను సిద్దిపేట సీపీ అనురాధ అభినందించారు. మొత్తానికి అత్తని హత్య చేసి సాధారణ మరణంగా చిత్రీకరించి ఇన్సూరెన్స్ డబ్బులు కాజేద్దామన్న అల్లుడి ప్లాన్ బెడిసికొట్టింది. సిసి కెమెరాలు ఈ కేసు ఛేదనలో కీలకపాత్ర పోషించాయి.

# బీసీలని మోసం చేస్తున్న రేవంత్ సర్కార్

మొదటి పేజీ తరువాయి



బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్రెడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంత్రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు లక్ష్మణ్. కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్లోపు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంత్రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు పెండింగ్లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు. రేవంత్రెడ్డి సర్కార్కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మంత్రుల పనితీరుపై కేబినెట్ సమీక్ష

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన 19వ కేబినెట్ సమావేశంలో మంత్రుల పనితీరుపై శాఖలవారీగా సమీక్ష జరిగినట్లు తెలిసింది. గత 18 కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలులో కొందరు మంత్రులు తమ సహచరులు, ముఖ్యమంత్రిని సైతం అధిగమించి అద్భుతమైన పనితీరును కనబరిచినట్లు సమాచారం. రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కేబినెట్ రిపోర్ట్ కార్డ్ తయారు చేయించారని.. అందులో మంత్రుల పనితీరుకు సంబంధించిన రిపోర్టును అధికారులు నివేదిక రూపంలో ఇచ్చినట్లు తెలిసింది. తెలంగాణ మంత్రుల మార్కుల పట్టిక తయారు చేయగా.. ఎవరు పాస్, ఎవరు ఫెయిల్? అనే విషయాలు తెలుసుకుందాం. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, సమాచార, పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ సహచరుల కంటే ముందు వరుసలో ఉన్నారు. ఉపముఖ్యమంత్రిగా, ఇందన శాఖను పర్యవేక్షిస్తున్న భట్టి విక్రమార్క గ్రీన్ ఎనర్జీతో సహా ముఖ్యమైన ఇంధన విధానాలను రూపొందించడంలో, సౌర, జల విద్యుత్ ఉత్పత్తిలో ఇతర రాష్ట్రాలతో ఒప్పందాలను ఖరారు చేయడంలో, పెరుగుతున్న ఆర్థిక అవసరాలను తీర్చడానికి వనరులను సమీకరించడంలో విజయం సాధించారు. వేసవిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ను తీర్చడం, దేశీయ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అందించడం వంటివి కేబినెట్ సమావేశాల్లో ఆమోదించిన విధానాల ప్రకారం జరగడం ప్రశంసలు అందుకుంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పరిశ్రమల స్థాపనకు ప్రపంచ పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా కేబినెట్ నిర్ణయాలను అమలు చేయడంలో చురుకైన పాత్ర పోషించారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించారు. భూ భారతి పోర్టల్ను అభివృద్ధి చేయడం, ఇందిరమ్మ ఇళ్లను వేగవంతంగా నిర్మించడం ద్వారా మంత్రి పొంగులేటి తన బాధ్యతలను పూర్తి చేశారు. ఈ ముగ్గురు టాప్3లో కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖలను నిర్వహిస్తున్నప్పటికీ.. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు అమలులో వెనుకబడ్డారు. నిధుల కొరత, మూసీ నది వెంబడి ఉన్న కాలనీల తరలింపులో అనేక అడ్డంకులు ఎదుర్కొన్నారు. అయితే, విద్య, హోం శాఖలను కూడా తన వద్ద ఉంచుకున్న ముఖ్యమంత్రి.. ఉపముఖ్యమంత్రి సహాయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను స్థాపించడంలో మంచి ఫలితాలను సాధించారు. శాంతిభద్రతలను పటిష్టం చేయడానికి, సైబర్ నేరాలను అరికట్టడానికి హోం శాఖ తీసుకున్న విధాన నిర్ణయాలు మంచి ఫలితాలనిచ్చాయి. పౌరసరఫరాల శాఖను పటిష్టం చేయడంలో సన్న బియ్యం పంపిణీని అమలు చేయడంలో సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయం సాధించినప్పటికీ.. ఇరిగేషన్ మంత్రిగా నీటిపారుదల రంగంలో లక్ష్యాలను చేరుకోలేకపోయారని సంబంధిత వర్గాలు తెలిపాయి. రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రిపోర్టు కార్డులో వెనకబడ్డారు. ముఖ్యంగా హైబ్రిడ్ అన్యూటీ మోడల్ కింద రహదారి నెట్వర్క్ అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలను అమలు చేయడంలో చురుకుగా లేరని తెలిసింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పలు నిర్ణయాలను అమలు చేయడంలో చురుగ్గా ఉన్నప్పటికీ.. వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కొంత నెమ్మదిగా ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంబంధిత శాఖలు, ముఖ్యంగా ప్లానింగ్ బోర్డు సహకారంతో కుల సర్వేను పూర్తి చేయడంలో చురుగ్గా పని చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
13.07.2025
హైదరాబాద్

epaper:vishalabharathi.com
www.vishalabharathi.com
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

# ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి నిర్వహించాలి

## మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రెడ్డి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ లో దీర్ఘకాలికంగా ఉన్నటువంటి కుమ్మరి కుంట పై రోడ్డు సమస్యను శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ..మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రెడ్డి సహాయంతో గత సంవత్సర కాలంగా హయత్ నగర్ డివిజన్లో దాదాపు 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా సూర్య నగర్ కాలనీ ప్రధాన రోడ్డు మార్గం, ముదిరాజ్ కాలనీ నుండి జైస్వాల్ ఫర్నిచర్ వరకు , గాయత్రి నగర్ కాలనీ నుండి ఇన్ఫర్మేషన్ కాలనీ వరకు, దత్తాత్రేయ కాలనీ వివిధ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈటెల రాజేందర్ రెడ్డి స్వయంగా జోనల్ కమిషనర్ కి ఫోన్ చేసి మరి హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, అదేవిధంగా హయత్ నగర్ డివిజన్లో దీర్ఘకాలికంగా ఉన్నటువంటి కుమ్మరి కుంట పై రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు గత నాలుగున్నర సంవత్సరాలుగా జి హెచ్ యం సి, ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, స్టాండింగ్ కమిటీలో కూడా ఈ యొక్క అంశంపై చర్చించడం జరిగిందని కావున వీలైనంత త్వరగా కుమ్మరి కుంట కట్టపై రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఈటల కి వారు విజ్ఞప్తి చేశారు, కుమ్మరి కుంట పై రోడ్డు మార్గం కేవలం హయత్ నగర్ డివిజన్ లో ఉన్నటువంటి దాదాపు 30 కాలనీవాసులకు మాత్రమే కాకుండా బి.ఎన్.రెడ్డి మీదుగా నాగార్జునసాగర్ హైవే వేలు కనెక్టివిటీ రోడ్డు మార్గం కావడంతో లక్షలాదిమందికి ఉపయోగకరంగా మారుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగా రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, ఎల్. బి. నగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, స్థానిక నాయకులు,వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి



**తిరుమలగిరి, విశాలభారతి:**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జులై14న జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన మల్లయ్య యాదవ్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా నూతన రేషన్ కార్డుల మంజూరు తో పాటు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నిదర్శనంగా నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో జనం తరలివచ్చి సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

# నగర మేయర్ ను బర్తడే ఆఫ్ చేయాలి

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు

**సికింద్రాబాద్, విశాలభారతి:**



నియోజకవర్గ సీతాఫల్మండి డివిజన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చెప్పడం జరిగింది. దురహంకార ధోరణితో ఎమ్మార్పీఎస్ దిమ్మెను కూల్చిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని భర్తరఫ్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.అందరినీ సమానమైన దృష్టితో చూడాల్సిన మేయర్ కి బంజారా హిల్స్ ఇన్ బి టి నగర్ వాడలో నిర్మించిన జెండాపై కక్ష ఎందుకు..? అని వారు ప్రశ్నించారు. గద్వాల విజయలక్ష్మి వెంటనే మాదిగ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు.కూల్చిన ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మను తిరిగి అదేచోట పునర్మించాలి అన్నారు .అధికార బలంలో అన్యాయంగా ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఉపసహరించుకోవాలి అని కోరారు. మాదిగ ఓట్లతో జడ్పిటిసి, ఎంపిటిసి, ఎమ్మెల్యే , అయ్యా నేడు ముఖ్యమంత్రి అయ్యానని ప్రగల్బాలు పలికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మాదిగలపై అనుచిత వాక్యాలు చేస్తూ అన్ని వర్గాలకు ఉద్యమాల ద్వారా సంక్షేమ ఫలాలు అందించిన 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ చరిత్ర గలిగిన ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మను కూల్చేసి, ఎమ్మార్పీఎస్ నేతలపై తమ అధికార బలంతో అక్రమ కేసులు పెట్టించిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తీరుపై తక్షణమే స్పందించి తనను మేయర్ పదవి నుంచి భర్తరఫ్ చేసి మాదిగలని అవమానించడమే కాకుండా అన్యాయంగా అక్రమ కేసులు పెట్టించిన మేయర్ గద్వాల విజయలక్ష్మిపై ఎస్సీ, ఎస్టీ,అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చెండేటి వేణుగోపాల్ మాదిగ, భూపతి సుజాత మాదిగ, సూరారం సుజాత మాదిగ, దావా శివప్రసాద్ మాదిగ, గసగంటి విజయ మాదిగ, ఎడ్ల రుద్ర మాదిగ, డప్పు మహేష్ మాదిగ, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు వినయ్ మాదిగ, చాగంటి యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగను ఘనంగా చేసుకుందాం

## ప్లానింగ్ కమిషన్ చైర్మనచిన్నారెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, విశాలభారతి:**

బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకుందామని ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బోనాల పండుగను పురస్కరించుకొని శివరాంపల్లిలోని రాందేవ్ బాబా ఆలయం వద్ద శనివారం మైలార్దేవపల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్, శాస్త్రిపురం డివిజన్ల పరిధిలోని అమ్మవారి ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు, బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు నిధులు కేటాయించి నిర్వాహకులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు అన్ని వర్గాల ప్రజల పండుగలను ఘనంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం చిన్నారెడ్డి, ప్రకాష్ గౌడ్ కలిసి మొత్తం రూ. 27 లక్షల విలువైన 79 చెక్కులను ఆయా ఆలయ కమిటీల ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంల ో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, ఆలయ ఈఓ రమాదేవి, సిద్దులగుట్ట ఈఓ రామ శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం సాధ్యం- ముక్కెర విజయ్



**ఆర్మూర్, విశాలభారతి:**

ఆలూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఆలూర్ మండలంలో 511 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని, వీటిలో 234 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి అయ్యిందని, 46 మందికి తొలి విడతగా రూ.1 లక్ష చొప్పున నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.అదే విధంగాకాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై చర్యలు చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం జరగడం కాంగ్రెస్ ప్రభుత్వ వల్లే సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజా సంక్షేమ పథకాలను సామాన్య ప్రజల వరకు చేరవేసేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లో పార్టీ జెండాలు ఎగరాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డుల ప్రక్రియ కూడా న్యాయబద్ధంగా, పారదర్శకంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. దీనికి సహకరిస్తున్న ఇంచార్జ్ వినయ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ దేగ పోశెట్టి, వైస్ మల్లారెడ్డి, నవనీత్, ఉదయ్,సంజీవ్, గంగారెడ్డి, శ్రీనివాస్, సాయి, శశి,వినోద్, భరత్, మహేష్, మాజీ సర్పంచ్ చిన్నయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలపేతం చేస్తాం

## మందకృష్ణ మాదిగ

**సికింద్రాబాద్, విశాలభారతి :**

క్షేత్రస్థాయిలో నిర్మాణాన్ని బలోపేతం చేసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం అవుదాం, పీడిత వర్గాల విముక్తి కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. సికింద్రాబాద్ మధురానగర్ లోని జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్ లో ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి, కో ఇన్చార్జిల సమావేశం జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎన్నో కష్టాలు , నష్టాలు, ఒడిదుడుకులు ఎదుర్కొని అనేక అడ్డంకులు అధిగమించి అంతిమంగా ఎస్సీ వర్గీకరణను సాధించి విజయాన్ని అందుకున్నామని అన్నారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ద్వారా విద్యా, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాల్లో మాదిగలు అభివృద్ధిలోకి నడుస్తారని అన్నారు.అయితే మాదిగలు అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించుకోవడానికి ఇకపై ఉద్యమాన్ని ముందుకు నదపాల్సిన అవసరం ఉందని అన్నారు.అంతేకాకుండా దేశంలో ఇప్పటికీ అన్ని రంగాల్లో అణచివేతకు గురైన పీడిత వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత కూడా ఎమ్మార్పీఎస్ ఉద్యమం మీదనే ఉందని అన్నారు.అందుకోసం ఉద్యమ నిర్మాణాన్ని అన్ని గ్రామాల్లో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.జాతి కోసం, సమాజం కోసం చదువుకుంటున్న మాదిగ విద్యార్థులు , యువకులు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం వికలాంగులతో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్లు పెంచాలని జరుగుతున్న పోరాటాన్ని క్షేత్రస్థాయిలో ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.బలమైన ఉద్యమ నిర్మాణంతో సామాజిక అసమానతల నిర్మూలన కోసం , పీడిత వర్గాల విముక్తి కోసం దేశ వ్యాప్తంగా పోరాటం చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, ఎం ఎస్ పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇంజం వెంకటస్వామి మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ మాదిగ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ మాదిగ , సొట్ట నరేంద్రబాబు మాదిగ, కోళ్ల శివ మాదిగ, మంద కుమార్ మాదిగ, బోర బిక్షపతి మాదిగ,రాగల ఉపేందర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, నరసింహారావు మాదిగ, డప్పు మల్లికార్జున్ మాదిగ తదితర అధ్యక్షులు ఇన్చార్యులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల బిల్లు అందజేత

**ఆర్మూర్,విశాలభారతి:**

ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ రథసారథి పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు నందిపేట్ మండలం లోని తల్వేద గ్రామంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో శనివారం ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి బేస్మెంట్ బిల్లులను అందజేయడం జరిగింది.గంజోళ్ల ఎల్లయ్య ఇంటి వద్ద సన్నబియ్యం సహపంక్తి భోజనం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మంద మహిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా రేవంత్ రెడ్డి సర్కార్ ఇస్తున్న సన్నబియ్యం తింటూ సంతోషంగా ఉన్నారని అదేవిధంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు కూడా ఇస్తున్నారని తెలిపారు ప్రజా పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు తల్వేద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇసుబ్,దమ్మాయి శ్రీను,గంగయ్యా,గాదె శ్రీను,మెండు శ్రీకాంత్, పీరాజీ నాగరాజు,నవీన్ గౌడ్, గంగారెడ్డి, చోటు,నితిన్, రా శ్వర్, లక్కంపల్లి ముత్యం, ధర్మన్న, తుక్కన్న, తోట మహేష్, కదిర్, బల్గం దశరథ్,మేకల గంగాధర్, గంగా సాయిలు, తిమ్ముల శివ,మల్లన్న,గొల్ల మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# కో లీవింగ్ హాస్టల్స్ పై చర్యలు తీసుకోవాలి

## ఇబ్రహీంపట్నం ఏసిపి కి బీజేవైఎం నేతల ఫిర్యాదు

### కో లీవింగ్ పేరుతో యువతి యువకులు అసాంఘిక కార్యకలాపాలు




**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ మంగళ్ పల్లి, ఆదిభట్ల లోని కో లీవింగ్ పేరుతో యువతి యువకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వాటిని ప్రోత్సహించే విధంగా హాస్టళ్లు ఉన్నాయని వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నేతల ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు కు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. విష సంస్కృతిని ప్రోత్సహించేలా కోలీవింగ్ పద్ధతి పెట్టడం వలన ఆదిభట్ల , ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని , దీనివల్ల యువతి యువకులు చెడిపోయే అవకాశం ఉందని, అలాంటి హాస్టల్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏసిపి నీ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల మహేందర్, బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గోదల శేఖర్ రెడ్ , రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆడెపు రాఘవేంద్ర , బీజేవైఎం ఆదిభట్ల అధ్యక్షుడు వినయ్ , నేతలు బీరప్ప , విజయ్ రజక్, శశిధర్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పలు పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

## బిఆర్ఎస్ పార్టీనూతన కార్యవర్గం ఎన్నిక

### గ్రామ శాఖ అధ్యక్షుడిగా ముదిగొండ వెంకటేష్



**చౌటుప్పల్, విశాలభారతి:**

మండల కేంద్రంలోని మల్కాపురం గ్రామంలో వివిధ పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బొంతల ఓంప్రకాష్,ఈదుల వెంకటేష్ మరియు తదితరులను మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. తదనంతరం మునుగోడు మాజీ శాసనసభ సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గా ముదిగొండ వెంకటేష్, ఉపాధ్యక్షులు జొన్నగంటి గోపాల్, శిలువేరు వెంకటేష్,బుర్ర జంగారెడ్డి,మరియు సోషల్ మీడియా అధ్యక్షులు గుర్రం శివకుమార్, మల్కాజ్గిరి శ్రీ శైలం మరియు యువజన సంఘం అధ్యక్షులు గా చమట్లా పరమేష్ ప్రచార కార్యదర్శి గా రాచర్ల వెంకటేష్,శివ గౌడ్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఆ పార్టీ శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వివిధ హెూదా గల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేసి రికార్డులు తారుమారు

## మంత్రి పదవి వచ్చినా రాకున్నా ప్రజాసేవ చేయడానికి సిద్ధం

### ఫార్మా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఫార్మాసిటీని రద్దు చేశాం

### ఫార్మా స్థానంలో కాలుష్య రహిత పరిశ్రమలు

### అర్హులకు త్వరలో డబుల్ బెడ్ రూం పంపిణీ కార్యక్రమం

### మీడియా సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసి రికార్డులను తారుమారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవి వచ్చినా రాకున్నా ప్రజాసేవ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నాననీ అన్నారు. నియోజకవర్గంలో ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ఆదిభట్ల సమీపంలో సర్వేనెంబర్ 44 లో 18 ఎకరాల ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసిన వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. గత రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు గత ప్రభుత్వం హయాంలో రికార్డులన్నీ తారుమారు చేసి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేశారని ఆయన మండిపడ్డారు. త్వరలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములపై విచారణ జరిపించి స్వాధీనం చేసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఫార్మా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఫార్మాసిటీని రద్దు చేయడం జరిగిందని వాటి స్థానంలో కాలుష్య రహిత పరిశ్రమలు స్థాపించడం జరుగుతుందని తెలిపారు. మంచాల మండలం లింగంపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను అర్హులైన పేదలకు త్వరలో డబుల్ బెడ్ రూమ్ లను పంపిణీ చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో వందల చెరువులు ఉన్నాయని, వాటిని సంరక్షించే బాధ్యత మాపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. గత మూడు రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చారని, నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన చెరువులను మాతో కలిసి పరిశీలించారన్నారు. చెరువులను కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే హెచ్చరించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
13.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# వేరు వేరు ప్రమాదాల్లో 5 గురు మృతి

**రాజేంద్ర, విశాలభారతి:**

నగర్ జోన్ పరిధిలోని నార్సింగి, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్, అత్తాపూర్ పరిధిలో వేరు వేరు ప్రాంతాలలో 5 గురు వ్యక్తులు మృతి చెందారు. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో పుప్పాల గూడ వైన్స్ ముందు గుండె నొప్పితో ఒక వ్యక్తి మృతి చెందాడు. కోకాపేట్ లేబర్ వద్ద ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడంతో ఒక వ్యక్తి గుండెపోటుతో మరణించాడు. రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సి సి ఎస్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గుర్తుతెలియని మృతదేహం లభ్యమయింది. హైదర్ గూడ లో నిర్మాణంలో ఉన్న భవనం పై నుండి పడి వ్యక్తి చెందాడు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వెనుక వెల్డింగ్ షాపు లో పని చేస్తున్న కార్మికునికి విద్యుత్ ఘాతం తగడంతో వ్యక్తిని వెంటనే ఆస్పత్రికి తరలించారు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్లో వ్యక్తులు మృతి పట్ల కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నామని రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ తెలిపారు.

## తల్లి మందలించిందని బాలుడి ఆత్మహత్య

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

తల్లి మందలించిందని ఓ 16 ఏళ్ల బాలుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్గూడ ఎర్రబోడలో శనివారం చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రబోడ ప్రాంతానికి చెందిన సునీల్(16) పదవ తరగతి పూర్తి చేసి ఖాళీగా ఉంటున్నాడు. చదువుకోవాలని తల్లి మందలించడం తో మనస్థాపానికి గురైన సునీల్ శనివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు.



# ఉచిత పథకాలు ఎవడబ్బ సొమ్ము

అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామన్న పాలకుల ధోరణి కారణంగా ..ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. ఉచిత పథకాలే అభివృద్ధి అన్నచందంగా పాలన సాగుతోంది. అభివృద్ధి పక్కకుపోయింది. కేవలం పందేరాలు కొనసాగుతున్నాయి. విద్య,వైద్యరంగాలను విస్మరించారు. మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదు. రోడ్ల విస్తరణ కానరావడం లేదు. దోమల నిర్మూలన అటకెక్కింది. పారిశుద్ధ్యం పడకేసింది.గ్రామాల్లో ఆర్థిక కార్యకాలాపాలు సాగడం లేదు. ఈ క్రమంలో కొత్తకొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు చాటుకుంటున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేస్తున్నారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెడుతున్నారు. ఉచిత విద్యుత్, కిలో రూపాయికే సన్న బియ్యం, ఉచిత బస్సు, ఇంటింటికీ పెన్షన్లు వంటి పథకాల జోరు కొనసాగుతోంది. వీటికి తోడు కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇవన్నీ అమలు చేయడానికి అప్పులు చేయడం, వడ్డీలకు మళ్లీ అప్పులు చేయడం, వివిధ రకాల్లో పన్నులు వడ్డించడం అలవాటయ్యింది. ఆదాయం పెంచే శాఖలపై అదేపనిగా సమీక్షలు చేయడం చేస్తున్నారు. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయడం లేదు. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం ద్వారా తమను తాము గప్ప పాలకులుగా భావిస్తు న్నారు. ఇప్పుడు ఖర్చు పెడుతున్న ప్రతిపైసా వీరి జేబులోంచి తీయడం లేదు. కనీసం ఒక్క రూపాయి కూడా ఇందులో కలపడంలేదు. రైతుభరోసా కావచ్చు...రుణమాఫీ కావ చ్చు...ఇతర పథకాలు




కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రప్రజలే అని గుర్తించాలి. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఇలాంటి పథకాల వల్ల ఆర్థిక దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చే ప్రమాదం రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలకు ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నామనుకుంటున్న కాంగ్రెస్, కూటమి పాలకులు కళ్లు తెరవాలి. పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ అధికారాన్ని గుప్పిట్లో ఉంచుకుని చేస్తున్న యత్నాలు విరమించుకోవాలి. ఉచిత పథకాలపై నెత్తీనోరు మొత్తుకుంటున్నా ఇద్దరు సిఎంలు వాటిని ఆపాలని ప్రయత్నించడం లేదు సరికదా అదేదో మహత్కార్యం చేసినట్లుగా ప్రకటనలు చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలపై కత్తెర వేయాలి. డబ్బుల పంపిణీని ఆపాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగిస్తున్న ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతుల రుణ మాఫీలు, ఉచిత్ గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల కారణంగా తెలంగాన అప్పుల్లో కూరుకుపోయింది. వీటిగురించి గొప్పలు చెప్పడం మానుకోవాలి. పథకాలు ఎంతమంచివైనా అర్హులకు సాయం అందించడంలో తప్పు లేదు. కానీ దుబారా పథకాలను కొనసాగిస్తే ప్రజలు ఊరికే వచ్చిన వాటిని తింటారు. తరవాత తిట్టడానికి కూడా వెనకాడరు. విపక్షాలు కూడా ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టాలని కోరాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యతులు కాగలరు. రూపాయికి కిలో సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రైతుభరోసా, ఉచిత బస్సు వంటి పథకాలు ఇలా ఒక్కోటి చెప్పుకుంటూ పోతే..ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్క గట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగుపడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరి పాలన అందించిన వారం అవుతాం. 78 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా ఇంకా పేదలు అంటూ పాలన చేయడం సరికాదు. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకు నేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించకపోవడం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు.



# బోనాల పండుగ నిర్వహణకు చెక్కుల పంపిణీ

**సికింద్రాబాద్, విశాలభారతి:**

బోనాల పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కింద సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని 212 దేవాలయాలకు రూ కోటి 12 లక్షల రూపాయలను ప్రభుత్వం చెక్కుల రూపంలో అందజేసింది. ఈ మేరకు శనివారం సీతాఫల్మండి లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి అదం సంతోష్ కుమార్,దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ రామకృష్ణలతో బోనాల ఉత్సవాల సందర్భంగా దేవాలయాల నిర్వాహకులకు పండుగ నిర్వహణ నిమిత్తం చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ బోనాల ఉత్స వాలను ప్రజలు ఘనంగా జరుపుకోవాలన్న ఆలోచనతో దేవాదాయ శాఖ పరిధిలో దేవాలయాలే కాకుండా ప్రైవేట్ దేవాలయాలకు తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. బోనాల పండుగ సందర్భం గా ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కర్రె యాకన్న కుటుంబాన్ని పరామర్శించిన కురుమ సంఘం

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలం పెద్దమదూరు గ్రామానికి చెందిన కర్రె యాకన్న రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న చిన్న మదూరు, పెద్ద మాదూరు కురుమ సంఘం సభ్యులందరూ నేడు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మన సంఘంలో ఒక బాధ్యతగా గుర్తించి మండల ప్రధాన కార్యదర్శి కర్రె మల్లేష్ 10,000 రూ"లో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమదూర్ కురుమ సంఘ అధ్యక్షులు కర్రె.గట్టయ్య, పెద్ద కురుమ శ్రీశైలం, రాంనర్సయ్య, కె.నర్సయ్య, కె.బీరయ్య, కె.రాజు, తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వద్దు.. పేపర్ బ్యాగే ముద్దు

## ఏటా జూలై12న పేపర్ బ్యాగ్ దినోత్సవం



**న్యూఢిల్లీ:** భూమిలో త్వరగా కరిగిపోయే పేపర్ బ్యాగ్‌ల పేరు మీద ఓ దినోత్సవాన్ని జరిపే పరిస్థితులు ఈ రోజుల్లో ఉన్నాయి. కారణం కాలుష్యం. ఇందుకు సంబంధించి కొన్ని కఠిన వాస్తవాలు తెలుసుకోవాలి. ప్రతి సంవత్సరం జులై 12న ప్రపంచ దేశాలన్నీ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని జరుపు తున్నాయి. తెల్లారితే చాలు... మనం ఏ షాపుకి వెళ్లినా... కూరగాయల కోసం, టిఫిన్ల కోసం వెళ్లినా ..ప్లాస్టిక్ లేదా పాలిథిన్ కవర్లలోనే ఐటెమ్స్ ఇస్తుంటారు. వాడి పారేశాక... అవి భూమిలో కరగవు. కొన్ని వేలు, లక్షల సంవత్సరాలు కరగకుండా అలాగే ఉంటాయి. ఫలితంగా సముద్రాలు, నదులు, డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగి పోతున్నాయి. చివరకు సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ కవర్లే ఎక్కువనే రోజులు వచ్చేలా ఉన్నాయి. ఈ పాలిథిన్ కవర్ల బదులు మనమే పేపర్ బ్యాగులు వాడితే బాగుంటుందనే ప్రచారం మొదలైంది. వీటి వల్ల పర్యావరణానికి కాలుష్యం పెద్దగా ఉండదు. పైగా... ఇవి భూమిలో త్వరగా కరిగిపోతాయి. ప్రతి సంవత్సరం ఈ రోజున స్కూళ్లు, కాలేజీలు, యూనివర్శిటీల్లో పేపర్ బ్యాగుల వాడకం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే పాలిథిన్ కవర్ల వల్ల కలిగే నష్టాలను వివరిస్తారు. అలాగే కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ప్రజలను పేపర్ బ్యాగులు వాడమని ప్రోత్సహిస్తాయి. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. అమెరికాకి చెందిన ఫ్రాన్సిస్ వోల్లే మొదటిసారి పేపర్ బ్యాగ్ యంత్రాన్ని తయారుచేశారు. ఓ రకమైన కలపతో ఈ బ్యాగులను తయారుచేస్తారు. 1871లో మార్గరెట్ నైట్... మరో యంత్రం చేశారు. అది ఫ్లాట్ బాటమ్ పేపర్ బ్యాగ్స్ తయారుచేసింది. ఆమెను గ్రాసరీ బ్యాగ్ మాతృమూర్తిగా పిలుస్తారు. ఇలా కాల క్రమంలో రకరకాల యంత్రాలు వచ్చి... మంచి పేపర్ బ్యాగులు తయార వుతున్నాయి. పేపర్ బ్యాగులు పర్యా వరణానికి హాని చెయ్యవు. వీటిని వాడటం చాలా ఈజీ. వీటిలో ప్యాకింగ్ తేలిగ్గానే ఉంటుంది. ఇవి చూసేందుకు చాలా అందంగా ఉంటాయి. ఇవి భూమిలో విష వ్యర్థాలను వదలవు. వీటిని వాడేశాక... న్యూస్ పేపర్లు, మేగజైన్లు, పుస్తకాలుగా రీసైక్లింగ్ చెయ్యవచ్చు.గతేడాది 2022 నాటికి యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలంటూ 2017లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఆచరణలో అది అమలు కావడం లేదు. మన దగ్గర మార్కెట్‌లోకి వస్తున్న ప్లాస్టిక్‌లో 80 శాతం తిరిగి సముద్రంలోకి చేరు తుంది. ప్లాస్టిక్ నియంత్రణ, డిస్పోజల్‌కు సరైన పద్దతులు అమలు చేయకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతోంది.

# రేవంత్ సర్కార్ కి ధన్యవాదాల

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దూదేకుల సంఘం అధ్యక్షులు భాష

**కూకట్ పల్లి, విశాలభారతి:**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దూదేకుల సంఘం అధ్యక్షులు భాష ధన్యవాదాలు తెలియజేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి పెద్దపీట వేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. అలాగే రాబోయే ఎన్నికలలో దూదేకుల ను గుర్తించి అర్హులు అయినా వారికి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ దూదేకుల కులస్తులకు అన్ని రకాలుగా ఆదుకోవాలని మేడ్చల్ జిల్లా మైనారిటీ ప్రజల తరుపున కోరుతున్నామని ఒక ప్రకటన తెలిపారు.

# ఘోరం... ఇది దారుణం

'గర్భ' గుడిలో జీవం పోసుకోవటంతో మొదలై కడదాకా అడుగడుగునా వివక్ష ఎదుర్కొంటున్న ఆడపిల్లకు మృత్యువు తరచు తారసపడుతు ంటుంది. అది పుట్టినిల్లా, మెట్టినిల్లా, నడివీధా, జనసమ్మర్థం లేని ప్రాంతమా అనే తారతమ్యం లేదు. హంతకులు ఏ రూపంలో వుంటారో, ఎక్కడ కాపుగాస్తారో తెలియదు. తండ్రా, సోదరుడా, కట్టుకున్నవాడా, అపరిచితుడా అనే తేడా కూడా లేదు. ఉసురు తీసేవాడు ఎవడైనా కావొచ్చు. కారణం ఏదైనా ఉండొచ్చు. హరియాణాలోని గురుగ్రామ్‌లో కన్నతండ్రే కాలయముడై నిష్కారణంగా తన కంటిపాపను చిదిమేసిన ఈ ఉదంతం దిగ్భ్రాంతికరమైనది. తండ్రి దీపక్ యాదవ్ తుపాకి గుళ్లకు బలైపోయిన టెన్నిస్ క్రీడాకారిణి రాధికా యాదవ్ చేసిన 'నేరం' ఏమీ లేదు. చిన్న వయసులోనే ఆ క్రీడలో రాణించి, ప్రతిభా పాటవాలు సొంతం చేసుకుని, అంచెలంచెలుగా ఎదగటమే ఆమె నేరం. కేవలం ఇరవై అయిదేళ్లకే రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ సర్క్యూట్‌లో ఆమె ర్యాంకు 113. ఆ విధంగా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణిగా కూడా నిరూపించుకుంది. సొంతంగా టెన్నిస్ అకాడెమీ నెలకొల్పింది. తన వంటి బాలికలకు శిక్షణనిస్తున్నది. వారు ఎదగటానికి ఆసరాగా నిలు స్తున్నది. అటువంటి రాధిక, కన్నతండ్రికి కంట్లో నలుసుగా మారిందంటే నమ్మగలమా? ఆమెను కాల్చిచంపటం తప్ప మరో దారిలేదని విశ్వసించాడంటే ఊహించగలమా? యువతరంలో చాలా మందికి ఆ వయసుకల్లా ఏం ఎంచుకోవాలో, ఎటుపోవాలో తెలియని అయోమయం ఆవరిస్తుంది.

## ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు

**భువనేశ్వర్:** ఒడిశాలో దారుణం చోటు-చేసుకుంది. ఓ ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు భరించలేని ఓ విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయతి ్నంచింది. దీంతో 90శాతం కాలిన గాయాలతో చావు బతుకుల మధ్య కొట్టు-మిట్టాడుతోంది. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన తోటి విద్యార్థి మంటలంటు-కోవడంతో తీవ్రంగా గాయ పడ్డాడు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యింది. న్యాయం జరగడం లేదనే ఆవేదనతో కాలేజీ ప్రాంగణంలోనే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఓ విద్యార్థిని బీఈడీ రెండో సంవత్సరం చదువుతోంది. ఓ విభాగాధిపతి సదరు విద్యార్థినిని కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తనమాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసింది. వారంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎటు-వంటి చర్యలు తీసుకో లేదు. వేధింపులకు గురిచేస్తున్న ఉపాధ్యా యుడిని రక్షించే ప్రయత్నం

## సీఎంకి ధన్యవాదాలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు

### జర్నలిస్టు తెల్ల హరికృష్ణ

**కూకట్ పల్లి, విశాలభారతి:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు కలిసి చేసిన పోరాట ఫలితమే అని కోనిగయాడుతూ సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెల్ల హరికృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.